విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-మచిలీపట్నం : నాణ్యమైన వస్తు సేవలు పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన ఉండాలని జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ అన్నారు. బుధవారం ఆమె స్పందన సమావేశపు మంది రంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, అవసరాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం మార్చి 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. వస్తువుల నాణ్యత, స్వచ్ఛత, సామర్థ్యం, ధర, ప్రమాణాలకు సంబంధించిన పరిజ్ఞానంపై వినియోగదారులకు అవగాహన కల్పించడం ఈ రోజుటి ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. వినియోగదారుల ఫారమ్ ఫిర్యాదు చేయడం ద్వారా వస్తు సేవల లోపాల్లోని పరిహారం పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారిణి వి. పార్వతి, జిల్లా కన్స్యూమర్ -1 ప్రెసెడెంట్ సి. హెచ్.కిషోర్ కుమార్, డిటిఓ సీతాపతిరావు, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం సభ్యులు సైకం భాస్కరరావు, మచిలీపట్నం కన్స్యూమర్ వాయిస్ కౌన్సిల్ ప్రెసెడెంట్ వేము కోటేశ్వరరావు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్వీఎస్.ఈశ్వరరావు, ఎల్పీజీ డీలర్స్ అసోసియేషన్ ప్రెసెడెం వాలిశెట్టి తిరుమలరావు, యూత్ యంగేజ్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎండి. బాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉగాదికి లక్ష్యాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో పేదలందరికి ఇళ్ల పథకం కింద ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు మందిరంలో మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పేదలందరికి ఇళ్లు కార్యక్రమం ప్రగతిలో వెనుకబడ్డ మండలాల అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా పేదలందరికి ఇళ్లు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని లబ్దిదారులకు తెలిపి ఇళ్ల నిర్మాణ ప్రగతిని మరింత వేగంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమం అమలులో అధికారులు, సిబ్బంది అనవసర జాప్యాన్ని అలసత్వం వీడాలన్నారు. లక్ష్యాన్ని సాధించని అధికారులుపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంపీడీవోలు, హౌసింగ్ డీఈలు హౌసింగ్ పై సమస్యలను అధిగమించి ముందుకు వెళ్లేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, సిమెంట్ అందజేసేందుకు అన్ని విధాలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు లక్ష్యాలు చేరుకోవడంలో నిర్లక్ష్యం వేస్తే వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సూచించారు. ఉగాదికి నిర్దేశించిన లక్ష్యం మరో ఆరు రోజుల్లో ముగియనుందని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు , డ్వామా, గృహ నిర్మాణశాఖ పీడీ జీవి సూర్యనారాయణ, జిల్లా సర్వే అధికారి గోపాల రాజా, కలెక్టరేట్ తాహిసిల్దార్ హరినాథ్, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపు విజయవాడలో సామూహిక ధర్నా

జయప్రదం చేయండి : రాజారత్నం

విశాలాంధ్ర-పెడన : ఈ నెల 17వ తేదీన విజయవాడలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద జరిగే సామూహిక ధర్నాను జయప్రదం చేయాలని పెడన మండల యూనియన్ అధ్యక్షుడు రాజారత్నం తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకంలో 86 వేల మంది పేద అట్టడుగు వర్గాల మహిళలు పనిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకంలో పని చేస్తున్న కార్మికులకు తీవ్రభారంగా పడిందన్నారు. రాజ్‌మాల్ట్ (రాగిజావా) ఉదయం 8 గంటల 45 నిమిషాలకే ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని అన్నారు. అయితే జగనన్న గోరుముద్ద పేరుతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని నిర్ణయం మంచిదే అయినా దానికి అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచకుండా దేశవ్యాప్తంగా ఇస్తున్న మెస్‌ఛార్జీలతోనే ఈ పథకాన్ని కొనసాగించటం ఎలా సాధ్యం అవుతుందన్నారు. రోజు రోజుకి విపరీతంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. మహిళా కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే మెస్ ఛార్జీలు ఏమూలకు సరిపోక అధికారులు రాజకీయ నాయకుల ఒత్తుళ్లు భరించలేక అవమానాలతో ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు. పనిభారం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకం ప్రచార ఆర్భాటాలు తప్ప కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు. మహిళా కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో కార్మికుల వేతనాలు పెంచి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రతి విద్యార్థికి రూ.30 మెస్ ఛార్జీలు పెంచి, ఉచితంగా వంటగ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సభ్యులు అందరూ విజయవాడలో ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సీనియర్ రెసిడెంట్స్‌కు ఇంటర్వ్యూ

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్స్ నియామకానికి ఈ నెల 18న ఉదయం 10.00 గంటలు నుండి సాయంత్రం 04.00 గంటలు వరుకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. విజయకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో ఈ ఇంటర్వ్యూ జరగుతుందన్నారు. జనరల్ మెడిసిన్ 3, జనరల్ సర్జరీ 3, అనాటమీ 5, ఫిజియోలాజీ 3, బయో కెమిస్ట్రీ 4, ఫార్మకాలజీ 4, మైక్రో బయాలజీ 4, పాథాలజీ 5, ఫోరెన్సిక్ మెడిసిన్ 3, కమ్యూనిటీ మెడిసిన్ 4, పిడియాట్రిక్స్ 1, రెస్పిరేటరి మెడిసిన్ 1, ఈ.ఎస్.టి. 1, ఆప్తమాలజి 1, అనస్థిషియా 1, రేడియాలజీ 2, ఎమర్జెన్సీ మెడిసిన్ 6, లకు ఇంటర్వ్యూ లు జరుగుతాయి అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 10 తరగతి సర్టిఫికేట్, ఎం.బి.బి.ఎస్, పి.జి., డిగ్రీ ధ్రువ పత్రాలు, పి.జి. మార్కులు లిస్టు, సోషల్ స్టేటస్ ధ్రువ పత్రం, ఆధార్ కార్డు, 4 నుండి 10 వ తరగతి వరుకు ధ్రువపత్రాలు తీసుకుని రావాలని ఆమె సూచించారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్ బాషా

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, హిందూ కళాశాలల్లో ఇంటర్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బుధవారం సందర్శించి పరీక్షా నిర్వహణ విధానం పరిశీలించారు. తొలుత పద్మావతి మహిళా జూనియర్ కళాశాల సందర్శించిన కలెక్టర్ పరీక్షా కేంద్రంలోని రూములు పరిశీలించి పరీక్షలు వ్రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన ఫర్నిచర్, త్రాగునీరు, ప్రధమ చికిత్స వంటి సౌకర్యాలు పరిశీలించారు. పరీక్షలు వ్రాస్తున్న రూముల్లో వెంటిలేషన్ సరిగా లేదని అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా సరైన వెలుతురు ఉండేలా చూడాలన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో 301 మంది అభ్యర్థులను కేటాయించగా ఈ రోజు మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 298 మందిని కేటాయించగా, ముగ్గురు గైర్ హాజరయ్యారని మిగతా వారందరు హాజరయ్యారని పరీక్షా కేంద్రం అధికారులు కలెక్టరుకు నివేదించారు. అనంతరం హిందూ కళాశాల కేంద్రంలో రూములు పరిశీలించిన కలెక్టర్ ప్రతి రూముకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. రూములు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం గమనించి పరిశుభ్రంగా ఉంచాలని కళాశాల ప్రిన్సిపాల్ను ఆదేశించారు. అభ్యర్థుల హాల్ టికెట్ల నెంబర్లతో "కేటాయించిన రూముల సమాచారం బోర్డు ఏర్పాటు చేయకపోవడం పట్ల పరీక్ష నిర్వహణ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అభ్యర్థులకు కేటాయించిన రూముల నెంబర్లతో బోర్డు వెంటనే ఏర్పాటు చేయలన్నారు. ఈ కేంద్రానికి ఈ రోజు మొదటి సంవత్సరం పరీక్షకు 393 మంది అభ్యర్థులకుగాను 384 మంది హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభ మయ్యాయన్నారు. కృష్ణాజిల్లా పరిధిలో 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం అభ్యర్థులు 37,477 మంది కాగా వీరిలో మొదటి సంవత్సరం 20,530, రెండవ సంవత్సరం 16,947 మంది అభ్యర్థులు అన్నారు. 52 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 52 మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించినట్లు, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ క్రింద నిషేదాజ్ఞలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా 4 ఫ్లయింగ్ స్క్వాడ్లను, 5 సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యూకేషన్ అధికారి బి.ఎస్ఆర్ వీ ప్రసాద్ కలెక్టర్ వెంట ఉన్నారు.

కూచిపూడిలో....

మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ కళాశాలలోని మొదటి సంవత్సరం విద్యార్థులు జనరల్ కోర్సుకు121 మందికి నలుగురు గైర్హాజర్ కావడంతో,117 మంది, వృత్తి విద్య కోర్స్ లకు 62 మందికి ఒకరు రాకపోవడంతో 61 మందిహాజరై తొలి రోజు పరీక్ష ఇంగ్లీష్ పత్రాన్ని రాశారు. ఆ కళాశాల లెక్కల అధ్యాపకులు కే కిరణ్ కుమార్ ముఖ్య పర్యవేక్షకులుగా కొనసాగగా మచిలీపట్నం లేడీ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు ఎల్. హిరణ్మయి డిపార్టెంటల్ ఆఫీసర్ గా వ్యవహరించారు. పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమని అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో ఉదయం 8:30 కల్లా విద్యార్థులు కాలేజీలోకి వచ్చి బోర్డుల మీద నెంబర్లు ఏ గదిలో కేటాయించారో చూసుకొని పరీక్షలుకు హాజరైనారు.

అవనిగడ్డలో...

ఇంటర్ మొదటి సంవత్సరం పరిక్షలు గురువారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికే విద్యార్థులు ఆ యా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. మొదటి రోజు మొదటి సంవత్సరం సంస్కృతం పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రం సెట్ నెం 1ను కేటాయించారు. విద్యార్థులు ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను పాల్గొన్నారు. విద్యార్థులకు తమ హాల్‌టికెట్ నెంబర్లను బోర్డులపై అధ్యాపకులు రూమ్ ల నెంబర్లు కనబడేటట్లుగా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందిని పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యం ప్రతి రూమ్ వద్ద ఏర్పాటు చేయగా, డిఎస్పీ మహబూబ్ భాషా పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

మొక్కజొన్నకు రక్షణ వలయంగా రంగు కాగితాలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ముళ్ళపూడి హనుమంతపురం మేడూరు అగినపర్రు కూడేరు ఐనపూరు తదితర గ్రామాలలో కొంత మంది రైతులు మొక్కజొన్న పంట వేశారు. పంట చేతికి వచ్చే సమయంలో పక్షులు చిలుకలు కోతులు నుంచి పంట కాపాడుకోవడానికి చేను చుట్టూ చీరలు రంగు కాగితాలు రక్షణ వలయంగా ఏర్పాటు చేశామని అవసరమైన చోట టపాకాయలు వేస్తున్నామని రైతులు తెలిపారు.మండలం మొత్తంగా రెండు వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట ఉందని పంట కూడా ఆశాజనకంగా వుందని వ్యవసాయాధికారులు తెలిపారు.

నిస్వార్థ సేవాతత్పరుడు బచ్చుల అర్జునుడు : దొంతు చిన్న

విశాలాంధ్ర-గన్నవరం : నిస్వార్థ సేవా తత్పరుడు బచ్చుల అర్జునుడు అని టిడిపి ప్రధాన కార్యదర్శి దొంతు చిన్న అన్నారు. గన్నవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ, గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి, జాతీయ క్రమశిక్షణా సంఘం చైర్మన్ బచ్చుల అర్జునుడు సంతాప సభ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, నీటిపారుదల సంఘం అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, బాపులపాడు మండలం అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు దండు సుబ్రహ్మణ్య రాజు, గుజర్లపూడి బాబురావు, పార్టీ సీనియర్ నాయకులు బొప్పన హరికృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్ మరియు నాలుగు మండలాల ముఖ్య నాయకులు నివాళులు అర్పించారు.

మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలి

విశాలాంధ్ర-ఘంటసాల: మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని మోపిదేవి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పద్మ అన్నారు. శ్రీకాకుళం రామాలయ ప్రాంగణంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సభాధ్యక్షురాలు (కమలా నెహ్రూ మహిళా మండలి) హెచ్ రాణికుమారి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మోపిదేవి ఎస్ఐ పద్మ మాట్లాడుతూ మహిళా సాధికారత దేశాభివృద్ధి పురోగతికి నిదర్శనమని, పురుషులకంటే మహిళలే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్నారని మహిళలను ఎవరు చులకనగా చూడరాదన్నారు. మహిళ తలుచుకుంటే ఏదైనా సాధించగలదని మహిళలు ఎప్పుడు అగ్రగామి ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని, సాంకేతిక పరిజ్ఞానంలో కూడా మహిళలు అగ్రకామిగా నిలవటం ఎంతో సంతోషదాయకం అన్నారు. ముందుగా శతాధిక వృద్ధురాలను కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మీయ అతిథి అయిన డాక్టర్ శారద (శారద డెంటల్ సర్జన్-చల్లపల్లి) వారిచే దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్, పామర్రు నియోజకవర్గ కార్యదర్శులు దగాని సంగీతరావు, సహాయ కార్యదర్శి హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, అవనిగడ్డ ఏరియా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గుత్తికొండ జ్యోతి, జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి, సహాయ కార్యదర్శులు సలోమి, జిల్లా కోశాధికారి కంటమనేని జోత్స్న, కార్యవర్గ సభ్యులు కోడి రాధాకృష్ణ, సీపీఐ సీనియర్ నాయకులు నడికట్ల బిక్షంరాజు, కోడి శ్రీనివాసరావు, నడికట్ల అర్జున్రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అవినాష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : గుణదల తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్, వైసీపీ యువ నాయకుడు దేవినేని అవినాష్ 35వ జన్మదినం దేవినేని అవినాష్ స్వగృహంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫాస్ట్ కూల్ ఏ.సి సంస్థ అధినేత ఆరిఫ్ ఖాన్ ఫ్రెండ్స్, న్యాయవాదుల ఫ్రెండ్ సర్కిల్‌తో కలిసి 101 కేజీల కేక్‌ను కట్ చేయించారు. రాజకీయ పండితుడు, సీనియర్ రాజకీయ నాయకులు, కడియాల బుచ్చిబాబుకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంగం కే. రవికృష్ణ, తోకల విజయ్, కొల్లూరు వెంకటేశ్వరరావు, అబ్దుల్ రిజ్వాన్, అబ్దుల్ రహీం, సాబీర్, మస్తాన్, మొన్న తదితరులు ఆరిఫ్ ఖాన్ అవినాష్ స్నేహితులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశీలించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో నూరు శాతం ఓడిఎఫ్ (ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ) కింద ప్రభుత్వంచే గుర్తింపబడిన గూడపాడు, వేములమడ, నిడుమోలు గ్రామాలను బుధవారం కేంద్ర బృందం పరిశీలించింది. ఆ బృంద సభ్యులు గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను, చెత్త నుండి సంపద కేంద్రాలను, ఎంపీ ఎలమెంటరి, జిల్లా పరిషత్ హైస్కూల్‌లను, పంచాయతీ కార్యాలయాలను పరిశీలించి మరుగుదొడ్ల వినియోగంపై ఆరా తీశారు. గ్రామాలలో కుటుంబాలు మరుగుదొడ్లు వినియోగిస్తున్నారా? వినియోగించటంలేదా? అనే అంశాలపై పరిశీలించి నమోదు చేసుకున్నారు. గ్రామాలలో పచ్చదనం, పరిశుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలను పరిశీలించి బహిరంగ మలవిసర్జనతో వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో ఈ.వో.పీ.ఆర్.డి. వీర్ల సీతారామరాజు, సర్పంచులు తాతా ఉగాది లక్ష్మి, వేములమడ సీతారామయ్య, కొమరగిరి అంజలి, గ్రేడ్ వన్ కార్యదర్శులు జి ఎస్ ఎస్ అంజనాదేవి, ఎం, ఎన్. ఎస్. మూర్తి, ఆయా సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్ వితరణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రవాస భారతీయుడు రూ.40 వేల విలువైన కంప్యూటర్ సెట్టు బహూకరించారు. ఆయన ఆ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన తన తండ్రి మండవ కోటేశ్వరరావు (పాల కంపెనీ అధ్యక్షులు), గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మండవ కోటేశ్వరరావు (బ్యాంకువిశ్రాంతధికారి) తో కలసి ప్రధానోపాధ్యాయులు ఎన్ వెంకట శ్రీధర్‌కు అందజేశారు. ఈనెల 4వ తారీఖున జరిగిన ఆ పాఠశాల 77 వార్షికోత్సవంలో ప్రధానోపాధ్యాయులు కోరిక మేరకు కంప్యూటర్ ను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ మానిటరింగ్.కమిటీ అధ్యక్షురాలు వేమూరి అమ్మిణి, ఉపాధ్యక్షురాలు వినీల కుమారి, లెక్కల టీచర్ మేకారాణిలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని వారిని అభినందించారు.

క్షయపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : దగ్గు విపరీతంగా వస్తూకళ్లె పడుతుంటే అశ్రద్ధ చేయక దగ్గరలోని వైద్యాధికారితో పరీక్షలు చేయించుకోవాలని కూచిపూడి కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ (సి హెచ్ ఓ) కళ్ళేపల్లి దివ్య సూచించారు. ఆమె కూచిపూడి సచివాలయ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు, కూడళ్ళలో ప్రజలకు దీనిపై పలు సూచనలు ఇచ్చారు. అలాగే మూడు వారాలకు మించి దగ్గు తో పాటురోజు రాత్రిపూట జ్వరం వస్తున్నా, కళ్ళెతో పాటు రక్తపు జల్లు పడుతున్నా, శరీరం బరువు తగ్గినా ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారిని సంప్రదించి కళ్లె పరీక్ష చేయించుకుంటే మంచిదని ఆమె హెచ్చరించారు. ఈమెతో పాటు ఆశా వర్కర్లు జశాంక, శ్యామల పాల్గొన్నారు.

మచిలీపట్నంలో హెచ్‌డీఎఫ్‌సీ కార్యాలయం

విశాలాంధ్ర-మచిలీపట్నం: దేశంలోని ప్రముఖ గృహ రుణ సంస్థ అయిన హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నంలో కొత్త కార్యాలయం ప్రారంభించింది. హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్, జి1, గ్రౌండ్ ఫ్లోర్, శ్లోక రెసిడెన్సీ, డోర్ నం.4/173, రాజుపేట, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్-521001 అడ్రస్ నందు నూతన కార్యాలయం తెరిచినట్లు హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రేణుసూద్ కర్నాడ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ వారి 23వ కార్యాలయంగా చెప్పారు. ఈ కొత్త కార్యాలయం కస్టమర్లకు చాలా సౌకర్యంగా ఉంటుందని, మచిలీపట్నం, ఆ చుట్టుపక్కల ప్రాంతాల వారికి తమ కలల ఇంటిని సొంతం చేసుకోడానికి గృహరుణాల కోసం అనుకూలంగా ఉంటుందన్నారు. కొత్త కార్యాలయం పట్టణానికి నడిబొడ్డున ఉందన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.15 వరకు తెరిచి ఉంటుందని, శనివారాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఉంటుందని, ప్రతినెలా మూడో శనివారం సెలవు అని వివరించారు.

ట్రస్ట్ హాస్పిటల్లో రోబోటిక్ సర్జరీ సేవలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నగరంలోని ట్రస్ట్ హాస్పిటల్లో ఆర్థోపెడిక్ రోబోటిక్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రతిష్టాత్మకమైన వైద్య సంస్థల్లో సుశిక్షుతులైన ఆర్థోపెడిక్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ యు. భార్గవ్ రామ్ ట్రస్ట్ హాస్పిటల్లో రోబోటిక్ సర్జరీ సేవలను అందిస్తున్నారు. తమ హాస్పిటల్లోని అత్యాధునిక రోబోటిక్ వైద్య విభాగంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్య నిపుణులను ట్రస్ట్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ యు. వెంకట రమణ ప్రత్యేకంగా అభినందించారు. అమెరికా, జర్మనీ దేశాల్లోని ప్రతిష్టాత్మక వైద్య సంస్థల్లో తాను రోబోటిక్ చికిత్సపై శిక్షణ పొందినట్లు డాక్టర్ భార్గవ్ రామ్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సీహెచ్. శ్రీనివాస్ నిశాంత్ పాల్గొన్నారు.

రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం : గరికిపాటి

విశాలాంధ్ర-ఘంటసాల : కొడాలి గ్రామంలో గుంటూరు.నాగేశ్వరరావు స్వగృహంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్షిరామ్ జన్మదినవేడుకలను మండలఅధ్యక్షుడు గరికిముక్కు.నాగేశ్వరరావు అధ్వర్యంలో నిర్వహించారు. బహుజన పెద్దలు గుంటూరు.చీమయ్య కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలు పంచారు..,కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ అధ్యక్షుడు వంగలపాటి వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తూ మాన్యశ్రీ కాన్షిరాం సిద్ధాంతాన్ని బహుజనులకు చేరవేసేందుకు అహర్నిశలు కృషిచేస్తామని రాజ్యాధికారం సాధిస్తేనే అణగారినజాతులకు మనుగడ సాధ్యం అవుతుంది అందుకే రాజ్యాధికారం దిశగా ఆలోచనా విధానం మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుముడి. శ్రీనివాసరావు, చుట్టూరి.మనోజ్, సిద్దెల.పవన్, చుట్టూరి.పవన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి కళాసంస్థల అభినందన

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : ఆర్ ఆర్ ఆర్ చిత్రానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డు దక్కటం తెలుగువారికి గర్వకారణం అని, ఈ అవార్డు భారతదేశ కీర్తిని ప్రతిభను ఇనుమడింప చేస్తుందని అంటూ ట్రిపుల్ ఆర్ చిత్ర బృందానికి పలు కళా సంస్థల ప్రతినిధులు వారి హర్షాన్ని తెలుపుతూ అభినందనలందించారు. పలు కళా సంస్థల వ్యవస్థాపకులు,ప్రతినిధులు శింగంశెట్టి చంద్రశేఖర్,చింతకాయల చిట్టిబాబు,పి సత్యనారాయణ, టి భాస్కర్, డేవిడ్ రాజు, బొర్రా నరేన్, మద్దెల శ్యాంప్రసాద్,చలపతిరావు, రామ్మోహన్, డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్త, గోళ్ళ నారాయణరావు,చీదెళ్ళ నాగేశ్వరరావు, డాక్టర్ చెట్లపల్లి మారుతి ప్రసన్న,కొప్పరపు వెంకట బలరామకృష్ణమూర్తి తదితరులు అభినందనలు తెలిపారు.

అమరావతే రాజధాని...: సోము వీర్రాజు

విశాలాంధ్ర-గుడివాడ: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతేనని, అందుకే ఈ ప్రాంతానికి అధిక నిధులు మంజూరయ్యాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. 25 ప్రాజెక్టుల నిర్మాణం ఈ ప్రాంతంలో చేపట్టినట్లు తెలిపారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులుగా రూ.10వేల కోట్లు విడుదలైనట్లు చెప్పారు. కృష్ణాజిల్లా, గుడివాడలోని బీజేపీ కార్యాలయంలో బూత్ స్వశక్తికరణ్ అభియాన్ బలోపేతంపై పార్టీ జిల్లా కమిటీ సభ్యులతో సమావేశమై వారికి కొన్ని సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌కు రూ.3లక్షల కోట్ల నిధులను మోదీ ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో బీజేపీ నేతలు రామినేని వెంకటకృష్ణ, గుత్తికొండ శ్రీరాజబాబు, అంగడాల సతీష్, వల్లపర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎట్టకేలకు తెరుచుకున్న గ్రంథాలయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : గ్రంథాలయ ముఖద్వారాన్ని ఎప్పటికి తెరుస్తారో అని వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. ఈ నెల 12వ తేదిన పత్రికలో గ్రంథాలయ ముఖద్వారాన్ని ఎప్పటికి తెరుస్తారో అన్న శీర్షిక వెలువడటంతో ఏడు సంవత్సరాలుగా మూసుకుపోయిన ముఖద్వార గేట్లను బుధవారం పంచాయతీ అధికారులు స్పందించి తెరిచారు. గ్రంథాలయం, పార్కు స్థలం ఒకే ప్రాంగణంలో ఉండటంతో 8 సంవత్సరాల క్రితం పార్కులో అభివృద్ధి పనుల నిమిత్తం ముఖద్వార గేట్లను మూసేసి పార్కు చివర చిన్న గేటును ఏర్పాటు చేసి రాకపోకలను కొనసాగిస్తున్నారు. కోట్లాదిరూపాయల విలువ చేసే స్థలాన్ని తంగిరాల వీరరాఘవయ్య, దాత ఎప్పుడో సమర్పించగా, ఆ దాత పేరు మీదగా ముఖద్వార గేట్లపై ఆర్చ్ కూడా ఏర్పాటు చేసి తంగిరాల వీరరాఘవయ్య పార్కుగా నామకరణం చేశారు. ఈ తరుణంలో దాతలను, వారి పేర్లను పట్టించుకోవడం లేదనే విమర్శలు సయితం తలెత్తగా అధికారులు మినపుండిపోయారు. మొత్తం మీద గ్రంథాల ముఖద్వార గేట్లు తెరుచుకోవడంతో సమస్యను వెలుగులోనికి తీసుకువచ్చిన పత్రికకు పలువురు అభినందనలు తెలిపారు.

'సమగ్ర కులగణన' జరగాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బీసీల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే తక్షణం సమగ్ర కులగణన జరగాలని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బీసీ సాధికార సమాఖ్య అధ్యక్షులు పామర్తి జయ ప్రకాష్ నారాయణ కోరారు. బీసీ సాధికార సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్‌లోని రమాపంక్షన్ హాల్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల దశాబ్దాల కాలంగా ఉన్న సమస్యలకు పరిష్కారం కావాలి అంటే సమగ్ర కులగణన జరపడం వల్లే సాధ్యం అవుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వి.గురున్నాథం , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరరావు ఆమ్ ఆద్మి పార్టీ కన్వీనర్ ఫణిరాజ్,బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, జై భారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, ఆర్.పి.ఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము - చల్లపల్లి

చల్లపల్లి మండలం, కృష్ణాజిల్లా

ఆర్.ఓ.సి.నెం.14/2023 ఎ1 **బహిరంగ వేలం ప్రకటన** తేది:15-03-2023

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం, చల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఈ దిగువ తెల్పిన అయిటము హక్కును సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దీ.20-03-2023వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి సదరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగారిచే గాని లేక వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని హెచ్చుపాట మొత్తము వెంటనే చెల్లించు పద్ధతిపై బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలంపాటలో పాల్గొను వారు నిర్ణీత ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. ఇతర షరతులు వగైరా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకోవచ్చును.

వ.నెం	అయిటం వివరములు	చెల్లించవలసిన ధరావత్తు	పాటలో పాల్గొను సమయంలో దాఖలు చేయవల్సిన సాల్వెన్సీ వివరంలు
1	చల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 2023-24సం॥నకు సోమవారం వారపు సంత ఆశీలు వసూలు చేసుకునే హక్కు	రూ. 1,00,000/-లు	రూ.5,00,000/- విలువ గల సాల్వెన్సీ పత్రం దాఖలు చేయవలెను.

నోటు: 1. సాల్వెన్సీ పత్రములు సంబంధిత రెవిన్యూ శాఖ అధికారి నుండి పొంది దాఖలు చేయవలెను. 2. పై పాట బాపతు బకాయిలున్న వారు పాటల్లో పాల్గొనుటకు అనర్హులు.

సం/- పంచాయతీ కార్యదర్శి,
చల్లపల్లి

జగనన్న గోరుముద్ద, మెస్ ఛార్జీలు, కార్మికుల వేతనాలు పెంచాలని

'సామూహిక రాష్ట్రస్థాయి ధర్నా' జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రవ్యాప్తంగా జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థుల మెస్ ఛార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, కార్మికుల వేతనాలు తక్షణమే రూ.10,000 అమలు చేయాలని కోరుతూ మార్చి 17న విజయవాడలో జరిగే "సామూహిక రాష్ట్రస్థాయి ధర్నా" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్‌బాబు శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కార్యదర్శి శైలజ కార్మికులను కోరారు. విజయవాడ నగరంలో గొల్లపూడిలోని బుధవారం వివిధ పాఠశాలలు సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మిడ్ డే వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాల అవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రచార ఆర్భాటాలకు వాడుకొని కార్మికులపై భారం మోపిందని రోజు రోజుకు విపరీతంగా నిత్యవసర ధరలు పెరుగుతున్న మెస్ చార్జీలు పెంచకపోవడం దారుణం అన్నారు. రోజుకో మెనుపెట్టాలని కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారు తప్ప మెనూ అమలకై మెస్ ఛార్జీలు పెంచడంలో విఫలం చెంది, పొంతన లేని పథకంగా మార్చారన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా అనేకసార్లు అధికారులకు, మంత్రులకు యూనియన్ ఆధ్వర్యంలో మెస్‌ఛార్జీలు పెంపు, కార్మికుల వేతనాలు పెంచాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆందోళనలతో వినతి పత్రాలు ఇచ్చినా స్పందించలేదన్నారు. ఇప్పుడున్న డైరెక్టర్ కనీసం కార్మికుల సమస్యలను తెలుసుకునే పరిస్థితిలో లేరన్నారు. ఒక పిల్లవాడికి రూ.7-9తో భోజనం ఎలా అందిస్తారని రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల పిల్లలను చదివిస్తే తెలుస్తుందని వారు విమర్శించారు.

జగనన్న గోరుముద్ద పథకం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అయితే మెస్ ఛార్జీలు పెంచకుండా కార్మికులపై భారం మోపే విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని వారు అన్నారు. 2019లో ఫిబ్రవరిలో రూ.2 వేలు పోరాటాల ద్వారా వేతనాలు పెంచారని అయితే ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా వేతనం పెంచలేదని వారు విమర్శించారు. మహిళా సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.. కార్మికుల సమస్యల పరిష్కారానికి విజయవాడలో చేసే "సామూహిక ధర్నా "కార్యక్రమాన్ని కార్మిక వర్గం జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఆదాయంపై దృష్టిసారించాలి : ఆర్టీసీ ఎండీ తిరుమలరావు

విశాలాంధ్ర-నందిగామ రూరల్ : ఏపీఎస్ ఆర్టీసీలో ఆదాయంపై దృష్టిసారించాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు సిబ్బందికి సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ స్టేషన్‌ను స్థానిక అధికారులతో కలిసి బుధవారం ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు పరిశీలించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలోని అవసరమైన మేరకు స్థలాన్ని వాడుకొని ఖాళీ ప్రదేశం ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ తదితర నిర్మాణాలు జరిపితే వచ్చే ఆదాయం గురించి ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో బస్టాండ్ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్టీసీ అధికారుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు ప్రయాణీకుల భద్రత తో పాటు సురక్షితమైన ప్రయాణం చేసేందుకు అన్ని సౌకర్యాలు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ ఎండి ద్వారకాతిరుమల రావు, ఈ డి ఓ బ్రహ్మానంద రెడ్డి, ఈడి జోన్ జిడుగు వెంకటేశ్వరరావు, సిపిఎం జాన్ సుధాకర్, డి ఎం ప్రసాద్, విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుసూదన్ రావు, ఏసిపి నాగేశ్వర్ రెడ్డి నందిగామ సిఐ కే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ ప్రత్యేక అధికారిగా షేక్ షెరీన్ బేగం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ప్రత్యేక అధికారిగా షేక్ షెరీన్ బేగంను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత వక్ఫ్ బోర్డు కాలపరిమితి ఈ నెల 13వ తేదీన ముగిసింది. ప్రస్తుతం వక్ఫ్ సర్వే కమిషనర్‌గా ఉన్న షెరీన్ బేగంను ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈ మేరకు మైనారిటీ శాఖ కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నలుగురికి కారుణ్య నియామకాలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశం కల్పించారు. ఈ మేరకు నగర మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం మేయర్ చాంబర్‌లో నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంలో కమిషనర్ మాట్లాడుతూ విద్యార్హతలను బట్టి జూనియర్ అసిస్టెంట్, శానిటరీ మేస్త్రి, పబ్లిక్ హెల్త్ వర్కర్, గార్డెనర్ వంటి పోస్టింగ్‌లను కేటాయిస్తూ ఆయా విభాగాల్లో పోస్టింగ్‌లు ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగం పొందిన వారు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

వీఎంసీకి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగర పాలక సంస్థ బయో-మెథనేషన్ - వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ప్రాజెక్ట్‌కు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును గెలుచుకుంది. విజయవాడ నగరంలో తడి చెత్తను శుద్ధి చేయడం, తక్కువ ఖర్చుతో తడి చెత్తను ప్రోసెస్ చేసి బయో-గ్యాస్ ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసినందుకు ఈ వార్డును గెలుచుకుంది.

అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్స్ : సీడీపీవో సత్యవతి

విశాలాంధ్ర-తిరువూరు: జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జిల్లా మహిళా సాధికారిత అధికారిణి జీ ఉమాదేవిల ఆదేశాల మేరకు తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు సీడీపీవో జీ సత్యవతి తెలిపారు. బుధవారం ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆకుకూరల్లో ఉండే పోషక పదార్థాలు గర్భవతులు, బాలింతలు, చిన్నారుల శారీరక పెరుగుదల, దృఢత్వానికి, మెరుగైన ఆరోగ్యానికి ఉపయోగపడతాయన్నారు. రక్తహీనత నివారణకు ఆకుకూరల ఆవశ్యకతను గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు వివరించాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పాలకూర, తోటకూర, గోంగూర వంటి ఆకుకూరలతో పాటు మునగ చెట్లు తప్పనిసరిగా పెంచాలని కార్యకర్తలకు ఆదేశాలిచ్చారు. అడిషనల్ సీడీపీవో జీ ఝాన్సీ, సూపర్వైజర్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెనొప్పిపై అవగాహన

విశాలాంధ్ర-కంచికచర్ల: పేరకలపాడులో బుధవారం జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు వెళ్తున్న కూలీలకు రానున్న ఎండాకాలం ని దృష్టిలో పెట్టుకొని, ఇటీవల సంభవిస్తున్న హార్ట్ ఎటాక్లను దృష్టిలో పెట్టుకొని సింగపూర్ నుంచి వచ్చిన కార్డియో డాక్టర్ శ్రీ ప్రదీప్ రెడ్డి తోటి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో ఏదైనా ప్రమాదానికి గురైన తీసుకోవలసిన తక్షణ చర్యలు, జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నె సాత్విక, సిహెచ్ ఓ, ఏఎన్ఎం, ఆశ వర్కర్, ఫీల్డ్ ఆఫీసర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో బూతు పురాణాలు నియంత్రించాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుషు లంకా గోవిందరాజులు డిమాండ్

విశాలాంధ్ర-నందిగామ రూరల్ : సోషల్ మీడియా వేదికగా యువతే లక్ష్యంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్‌లో జరుగుతున్న బూతు పురాణాలు, ఆన్‌లైన్ మోసాలను నియంత్రించాలనీ అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు కోరారు. స్థానిక రైతుపేట సీఆర్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో రోజురోజుకి ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్నాయనీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్‌లు, అశ్లీలత, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయని, ఫేస్ బుక్ బూతుబుక్‌గా తయారైందని అమాయక యువతకు వలవేసి యువతను ప్రెడదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఫోన్ ఓపేన్ చేస్తే చాలు బూతు వీడియోలు, యాడ్‌లు అశ్లీలచిత్రాలు దర్శనం ఇస్తూ యువతను మభ్యపెడుతున్నారని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు కళ్ళు ఉండి లేని విధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. సోషల్ మీడియా ద్వారా యువతను టార్గెట్‌గా చేసుకుని కొన్ని యాప్‌ల నిర్వాహకులు మోసాలకు పాల్పడున్నారని అటువంటి వాటిని ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పెరుగుతున్న అశ్లీలతకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ పోరాడుతుందని తెలిపారు. అన్నీ జిల్లాలలో పోలీస్ అధికారులను కలిసి ఫిర్యాదులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మన్నే హనుమంతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మౌలాలి, నాగరాజు పాల్గొన్నారు.

రేపు ఆశావర్కర్ల ధర్నా విజయవంతం చేయండి : కళ్లేపల్లి శైలజ

విశాలాంధ్ర-విజయవాడ : ఆశా కార్యకర్త లకు కనీస వేతనం రూ.21000 చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద జరిగే సామూహిక నిరసన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కార్యదర్శి కళ్ళేపల్లి శైలజ పిలుపునిచ్చారు. గొల్లపూడి సెక్టార్‌లోని ఆశా వర్కర్లతో బుధవారం జరిగిన సమావేశంలో శైలజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దీర్ఘకాలికంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యలపై ఆమె మాట్లా డుతూ రాష్ట్రంలో దాదాపు 42,346 మంది ఆశా వర్కర్లు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందిస్తున్నారని గర్భవతుల నమోదు నుండి బిడ్డ ఆరోగ్యంగా నడిచే వరకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్కరమైన ఆపద సమయాల్లో ముందుండి సమాజంలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా పనిచేశారన్నారు. కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ ఇచ్చే ప్రతి ప్రోగ్రాంలో వారు తమదైన ముద్ర వేసుకున్నారన్నారు. అయినప్పటికీ సమాజంలో పెరుగు తున్న ధరలు కనుగుణంగా వారి జీతాలు పెరగకపోవడం వారికి ఇచ్చేది ప్రభుత్వం కేవలం రూ.10 వేలు మాత్రమే అందులో కేంద్ర ప్రభుత్వం ఆరున్నర వేలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర వేలు ఇస్తుందన్నారు. ఆనాడు ప్రతిపక్షనాయకుడిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలలో ఆశావర్కర్లకు 'మీ కష్టాలు నేను చూశాను-నేను విన్నాను మీకు నెలకు రూ.20 వేలు ఇస్తాను' అని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన తరువాత తుంగలో తొక్కారన్నారు. వారితో వెట్టిచాకి చేయిస్తూ వారి భవిష్యత్తులో పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు లేకుండా పోయిందన్నారు. సామాజిక భద్రత లేనందువల్ల ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.21 వేలకు పెంచి జీవో జారీ చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఆశా వర్కర్లను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాలు పెంచాలని డిమాండ్ చేశారు. శ్రామిక మహిళా ఫోరం తరుపున ఆశాలకు రికార్డులను కూడా ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్తల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి ఆశాకు ఉద్యోగాలలో వెయిటేజ్ మార్కులు విధిగా ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్లు రాజకీయ వేధింపులు, లైంగిక వేధింపులు అరికట్టాలని కోరుతూ సామూహిక దీక్షకు ఆశా కార్యకర్తలు తరలిరావాలని శైలజ పిలుపునిచ్చారు.

జాతీయ పెన్షన్ విధానం తెలుసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వేలో కొత్త ఉద్యోగినులకు జాతీయ పెన్షన్ విధానంలో ఉన్న విధివిధానాలను తెలుసుకోవలిసిన అవసరం ఉందని సీనియర్ డివిజనల్ పర్సనల్ అధికారి ఎమ్.బాల మురళీధర్ తెలిపారు. రైల్వే ఆడిటోరియంలో బుధవారం రైల్వే ఉద్యోగుల కోసం ప్రత్యేక జాతీయ పెన్షన్ సిస్టమ్ క్యాంపు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని రైల్వే ఉద్యోగుల కోసం నేషనల్ పెన్షన్ సిస్టమ్‌పై ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎపిఓ కె.శ్రీనివాసరావు, మెకానికల్, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు

రైల్వే హిందీ నాటక పోటీలలో విజయవాడ డివిజన్‌కు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అఖిల భారత రైల్వే హిందీ నాటక పోటీలలో విజయవాడ డివిజన్ హిందీ ద్వితీయ స్థానంలో నిలిచింది.ఈనెల 14న పంజాబ్‌లోని కపుర్తలాలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీలో ఆల్-ఇండియా హిందీ డ్రామా పోటీలలో విజయవాడ డివిజన్ నుండి వెళ్ళివారు "పైపీలిక-చీంతి కి జీత్" ప్రదర్శన ఇచ్చారు. ఈ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతి పొందింది. జాతీయ స్థాయి హిందీ పోటీలో "బెస్ట్ మేకప్", "బెస్ట్ మ్యూజిక్", "బెస్ట్ స్టేజ్ సెట్టింగ్స్" అవార్డులు లభించాయి. జాతీయ రైల్వే హిందీ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన విజయవాడ జట్టును డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్,ఏడిఆర్ఎంలు డి.శ్రీనివాసరావు(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ఎం శ్రీకాంత్ (ఆపరేషన్స్) అభినందించారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు : సీపీ కాంతి రాణా

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా అన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన క్రమంలో సీపీ కాంతి రాణా పరీక్ష కేంద్రాలను తనఖీ చేశారు. మాచవరం ఎస్.ఆర్.ఆర్. కళాశాల, పటమట మేరీస్ స్టెల్లా కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పోలీస్ అధికారులకు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్లకు పలు సూచనలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో మొబైల్ ఫోన్ లను అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు మూయించాలని, పరిసరాల్లో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు తిరగకుండా చూడాలని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన కనీస వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

కాంగ్రెస్ పార్టీకి నూతలపాటి రాజీనామా

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ పరిపాలనా కార్యదర్శి, కీలకనేత నూతలపాటి రవికాంత్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆమేరకు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాశారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి రవికాంత్ దూరంగా ఉంటున్నారు. ఆ పార్టీకి అంటీ ముట్టనట్లుగా ఉంటున్న ఆయన ఎక్కడా కూడా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం లేదు. విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి గ్రామ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు రాష్ట్రాలలో వివిధ హోదాలలో పనిచేశారు. విభజన అనంతరం రాష్ట్ర రాజకీయాలపై దృష్టి సారించిన రవికాంత్ అనతి కాలంలోనే ఏపీసీసీ లో కీలకనేతగా వ్యవహరించారు. విభజన అనంతరం రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు డాక్టర్ రఘువీరా రెడ్డితో కలిసి సుదీర్ఘకాలం పనిచేశారు. ప్రస్తుత అధ్యక్షుడు రుద్రరాజుతో కలిసి కొద్దికాలం పనిచేసిన రవికాంత్ గత కొంతకాలం గా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఆకస్మికంగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ కి రవికాంత్ గుడ్ బై చెప్పారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చర్యలు

విశాలాంధ్ర-ఎ.కొండూరు : చీమలపాడు గ్రామంలో బుధవారం గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరి, మొక్కజొన్న, ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కెవికె గరికపాడు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఏమమేక్టిన్ బెంజాయేట్ 0.4గ్రా లీటర్ లేదా స్పైనోసెడ్ 0.3 మీ.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువ శాస్త్రవేత్తలు డా.పి.యస్.శివప్రసాద్, డా.ఐ.వెంకట్ రెడ్డి, డా.ఎన్.రాజశేఖర్, డా.లక్ష్మీ కళ, డా.ఎమ్.రాజ నరసింహ, ఏవో షేక్. టిప్పుసుల్తాన్, ఏఈవో ఎ. రామచంద్రరావు, విహెచ్‌ఏ ఎం.వెంకటేశ్వరావు రైతులు పాల్గొన్నారు.

ఎవెన్యూ ప్లాంటేషన్ పనుల పరిశీలన

విశాలాంధ్ర-గంపలగూడెం : గ్రామ పరిధిలోని ఎవెన్యూ ప్లాంటేషన్ పనులను బుధవారం ఎంపీడిఓ ఎర్రమల పిచ్చిరెడ్డి పరిశీలించారు. 3 200 మంది జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు పనిచేస్తున్నారని, పనిచేసే వారికే మస్టర్లు వేయాలని ఎంపీడీవో ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి వేల్పుల వెంకటేశ్వరరావు, సంబంధిత ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ఎక్సెల్ ప్లాంట్లలో ఇన్ఫర్మేషన్ సెంటర్, పార్కు డెవలప్మెంట్‌పై సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లో బుధవారం నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హైదరాబాదు నుండి వచ్చిన ఆర్కిటెక్ ప్రొఫెసర్ బాబురావు, వీఎంసీ అధికారులతో సమీక్షించారు. ఎక్సెల్ ప్లాంట్‌లో ఇన్ఫర్మేషన్ సెంటర్ అండ్ పార్కు డెవలప్మెంట్‌పై అధికారులతో చర్చించి వివరాలు అడిగితెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

నగరంలో విశ్వక్ సేన్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : నగరంలో సినీ హీరో విశ్వక్ సేన్ సందడి చేశారు.ఆయన దర్శకత్వం వహించిన దాస్ కి ధమ్కీ చిత్రం ప్రమోషన్స్ లో భాగంగా విజయవాడకి విచ్చేశారు. బందరు రోడ్డు లోని ఒక హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ చిత్ర దర్శకుడిగా, నిర్మాతగా, స్టోరీ రైటర్ గా ఎక్స్పీరియన్స్ చాలా బాగుందన్నారు.డ్యూయల్ రోల్లో నటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. విలేకరుల సమావేశం లో కమెడీయన్ ఆచంట మహేష్ పాల్గొన్నారు.

క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : కొనకంచిలో యూపీ స్కూల్, జెడ్పీ స్కూల్ విద్యార్థులకు యూనియన్ బ్యాంక్ క్రికెట్, వాలిబాల్, కిట్లు, ఫ్యాన్లు, జెడ్పీటీసీ ఉట్ల. నాగమణి, సర్పంచ్. గోనెల దేవి, ఎంపీటీసీ కనగాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ టీ ఆర్ జిల్లా యూ నియన్ బ్యాంక్ డిజియం యువి రజనీకాంతరావు, ఏజిఎం పవన్ కుమార్, అగ్రి డిపార్ట్ మెంట్ ఇన్‌చార్జీ. ఉదయబాస్కర్, బ్రాంచి మేనేజర్ నాగరాజు, హైస్కూల్ హెచ్ఎం వెంకయ్య, బ్యాంక్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

19న సీఎం జగన్ తిరువూరు పర్యటన : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈ నెల 19వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్య దీవెన పథకం కింద అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు తిరువూరులో నిర్వహించనున్న సభను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. సీఎం పర్యటనకు అవసరమైన ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో బుధవారం కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదిన తిరువూరులో జరగాల్సిన సీఎం పర్యటన అనివార్య కారణాల వల్ల ఈనెల 19వ తేదిన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్లను జేసీ పర్యవేక్షించాలని, ఏర్పాట్లులో భాగంగా హెలిప్యాడ్, సభా వేదిక, బ్యారిగేడ్స్ తదితర ఏర్పాట్లను స్థానిక మున్సిపల్ కమీషనర్ సహకారంతో ఆర్ అండ్ బిబీ ఎస్ఇ ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు అవసరమైన వాహనాలను ట్రాన్స్‌పోర్ట్ అధికారులు సమకూర్చాలన్నారు. సభా ప్రాంగణం వద్ద అంబులెన్స్, వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి మందులు సిద్ధం చేయాలని వైద్యాధికారికి సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో జేసీ ఎస్.నుపూర్ అజయ్, నుజివీడు ఆర్‌డీవో వైవీ.ప్రసన్నలక్ష్మి, డ్వామా పీడీ జే.సునీత, డీఎస్‌వో కోమలి పద్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.సుహాసిని, గిరిజన సంక్షేమ, సాంఘీక సంక్షేమ అధికారులు ఎం.రుక్మాందగయ్య, ఎన్‌వీ.విజయభారతి, సమాచార పౌర సంబంధాల అధికారి ఎం.సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ డైరెక్టర్ కిచెన్ గార్డెన్ పరిశీలన

విశాలాంధ్ర-కంచికచర్ల : శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి ఉమాదేవి కంచికచర్ల, పరిటాల, మున్నలూరు అంగన్వాడీ కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొక్కల పెంపకం కోసం స్థలం లేని కేంద్రాలలో కిచెన్ గార్డెన్ పెంపకంలో భాగంగా ఉపయోగంలో లేని నైలాన్ సంచులు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ సీసాలు,డబ్బాలు, కుండీలలో మట్టి పోసి విత్తనాలు వేసి అన్ని రకాల ఆకుకూరలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ లక్ష్మీ భార్గవి, సూపర్వైజర్లు షేక్ కరీమా, తారాబి ఇతర అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT GANNAVARAM
E.P. NO. 1/2023 in O.S.NO.2/2018

Between:
Yerramsetti Sri Hari ... DHR
AND
Annavarapu Siva Sankara Rao .... JDR
To,
Annavarapu Siva Sankara Rao,
S/o Venkateswarlu, D.No. 49-4/1-10B,
Karmel Nagar, Adarsha Colony,
Gunadala, Vijayawada - 520004.

పై నెంబరు ఇ.పి. నందు జెడీఆర్ అయిన మీరు నోటీసులు అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా... ది.03-04-2023 తేదీ ఉదయం గం.10.30 ని.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టువారు పై ఇ.పి. నందు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేయడమైనది.
వాయిదా తేదీ: 03-04-2023

/// BY COURT ORDER ///

VIJAYAWADA
Dt.15-03-2023

Y. PULLA REDDY
Advocate for DHR
VIJAYAWADA

గ్రామ పంచాయతీ కార్యాలయము - వీరులపాడు
వీరులపాడు మండలం, యన్.టి.ఆర్.జిల్లా
టెండర్ ప్రకటన తేది : 15-03-2023

యన్.టి.ఆర్ జిల్లా, వీరులపాడు మండలం, వీరులపాడు గ్రామపంచాయతీ పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-01, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-01, మొత్తం ముగ్గురు వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, ది.20-03-2023న మధ్యాహ్నం గం.12.00 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.3.00లకు సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జతపరచగలరు. టెండర్ల కాలపరిమితి 01.04.2023 to 31.03.2024 వరకు అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

వ.నెం	పని వివరములు	కాలము	ధరావత్తు
1	రక్షిత మంచినీటి సరఫరా, వీధిదీపాల రిపేరు పనులు, పారిశుద్ధ్యం నిర్వహణ (మొత్తం-03)	ది.1-4-2023 నుండి ది.31-03-2024 వరకు	3000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

శ్రీ కన్నమాల సురేష్‌బాబు, సర్పంచ్, వీరులపాడు
శ్రీ కె. నాగేశ్వరరావు, కార్యదర్శి, వీరులపాడు

గ్రామ పంచాయతీ కార్యాలయము - కొణతాలపల్లి
వీరులపాడు మండలం, యన్.టి.ఆర్.జిల్లా
టెండర్ ప్రకటన తేది : 15-03-2023

యన్.టి.అర్ జిల్లా, వీరులపాడు మండలం, కొణతాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-01, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-01, మొత్తం ముగ్గురు వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, ది.ది. 20-03-2023న మధ్యాహ్నం గం.12.00 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.3.00లకు సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జతపరచగలరు. టెండర్ల కాలపరిమితి 01.04.2023 to 31.03.2024 వరకు అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

వ.నెం	పని వివరము	కాలము	ధరావత్తు
1	రక్షిత మంచినీటి సరఫరా, వీధిదీపాల రిపేరు పనులు, పారిశుద్ధ్యం నిర్వహణ (మొత్తం-03)	ది.1-4-2023 నుండి ది.31-03-2024 వరకు	3000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

శ్రీమతి నంద్రు సౌజన్య, సర్పంచ్, కొణతాలపల్లి
శ్రీ కె. నాగేశ్వరరావు, కార్యదర్శి, కొణతాలపల్లి

గ్రామ పంచాయతీ కార్యాలయము - జక్కంపూడి
టెండర్ ప్రకటన

యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి గ్రామపంచాయతీ నందు ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ పనులు వ్యక్తిగత టెండర్ పద్ధతిపై నిర్వహించుటకు గాను ది.23-03-2023 మధ్యాహ్నం 12.00గంటల వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మ.12.30గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయ పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	సంఖ్య	కాలము	ధరావత్తు
1	సానిటేషన్ సిబ్బంది	7	ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు	ఒక్కొక్కరికి 1000/-
2	ట్యాంకు ఆపరేటర్	1		1000/-
3	ఆఫీసు బాయ్	1		1000/-
4	ఆటో డ్రైవర్	1		1000/-
5	ఎలక్ట్రీషియన్	1		1000/-

నోట్ : కాంట్రాక్టు లేబరు స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గత అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధులను బట్టి పేమెంటు చెల్లించబడును.

సం/- శ్రీమతి ఎం.ఎం.ఆనందకుమారి, ప్రత్యేక అధికారి, జక్కంపూడి
సం/- శ్రీమతి టి. భారతి, కార్యదర్శి, జక్కంపూడి

గ్రామ పంచాయతీ కార్యాలయము - అంబాపురం
టెండర్ ప్రకటన

యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామపంచాయతీ నందు ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ పనులు ఏజెన్సీ పద్ధతిపై నిర్వహించుటకు గాను ది.23-03-2023 ఉదయం 11.00గంటల వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 11.30గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయ పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరములు	సంఖ్య	పనిచేయవలసిన కాలం	ధరావత్తు
1	కాంట్రాక్టు లేబరు ప్రజారోగ్య పనులు నిర్వహించుటకు	18	ది. 01-04-2023 నుండి 31-03-2024 వరకు	రూ.22,000/-
2	కాంట్రాక్టు లేబరు ట్యాంకు వాచరు పనులు నిర్వహించుటకు	1		
3	కాంట్రాక్టు లేబరు ఎలక్ట్రికల్ పనులు నిర్వహించుటకు	1		
4	కాంట్రాక్టు లేబరు డ్రైవర్ (ట్రాక్టర్ మరియు ఆటో నడుపుట)	2		
5	గ్రామ పంచాయతీకి కావాల్సిన ఈ క్రింది తెలిపిన సామాగ్రి 1. మంచినీటి సరఫరా సామాగ్రి, 2. స్టేషనరీ, 3. వీధి దీపములు, విడి భాగములు, 4. ప్రజారోగ్యం			రూ.5000/-

నోట్ : కాంట్రాక్టు లేబరు స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గత అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధులను బట్టి పేమెంటు చెల్లించబడును.

సం/- శ్రీ గండికోట సీతయ్య, సర్పంచ్, అంబాపురం
సం/- శ్రీమతి టి. భారతి, కార్యదర్శి, అంబాపురం